# Standing Committee Conducts Review of AIIMS Development Activities

సాక్షి

## ఎయిమ్స్‌లో మెరుగైన సేవలందించాలి

- స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపీ చామల

సాక్షి, యాదాద్రి : ఎయిమ్స్‌లో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఎయిమ్స్ ఆవరణలో మౌలిక వసతుల కల్పన, నూతన ప్రాజెక్టుల పురోగతిపై స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ అత్యున్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపీతోపాటు ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమితా అగర్వాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఫేజ్-1లో చేపట్టిన ఎయిమ్స్ భవన సముదాయం పనులు త్వరగా పూర్తిచేయాలని కోరారు. గుర్తింపు పొందిన జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఎయిమ్స్‌లో ప్రత్యేకంగా సదుపాయలు కల్పించాలని డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో ప్రారంభించే నూతన బ్లాక్‌లో జర్నలిస్టులకు ప్రత్యేక వైద్య సదుపాయం కల్పిస్తానని డైరెక్టర్ అమితా అగర్వాల్ హామీ ఇచ్చినట్లు ఎంపీ చెప్పారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు సహాయకులుగా వచ్చే వారికోసం విశ్రామ్ సదన్ నిర్మాణం అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ సమావేశంలో స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ డా. శైలేంద్ర హండు, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్.మూర్తి, ప్రొఫెసర్ డాక్టర్ తీర్థంకర్ దేబ్, ప్రత్యేక ఆహ్వానితులుగా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రాజనీష్ మిశ్రా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.శశికుమార్ పాల్గొన్నారు.



ఎంపీ చామలకు మొక్క అందజేస్తున్న ఎయిమ్స్ డైరెక్టర్ అమిత్ అగర్వాల్

17/06/2026 | Yadadri District | Page : 7
Source : https://epaper.sakshi.com/

ఈనాడు
epaper.eenadu.net

# నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయండి : ఎంపీ చామల

బీబీనగర్, న్యూస్‌టుడే: తెలంగాణ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు బీబీనగర్ ఎయిమ్స్‌లో అన్ని ప్రాజెక్టులు నిర్ణీత గడువులోగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు.



బీబీనగర్ ఎయిమ్స్‌లో నిర్వహించిన స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ సమావేశం

ఎయిమ్స్ స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎయిమ్స్ ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పన, నూతన ప్రాజెక్టుల పురోగతిపై ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అమితా అగర్వాల్‌తో చర్చించారు. ఎన్‌సీసీ, హెచ్ఐటీఈఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఫేజ్-1 నిర్మాణ పనుల పురోగతి, హెచ్ఎండీఏ కనెక్టివిటీ, టీఎస్ఆర్టీసీ ప్రజారవాణా సౌకర్యాలు, ఫైర్ సర్వీసెస్ నుంచి అవసరమైన అనుమతులపై సమీక్షించారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు. గుర్తింపు పొందిన జర్నలిస్టులు, వారి కుటుంబాలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం, రోగులు, అత్యవసర సేవలకు ప్రయాణ సమయాన్ని తగ్గించేలా కొండమడుగు వైపు యాక్సెస్ రోడ్డు ఏర్పాటుపై చర్చించారు. సమావేశంలో స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ డాక్టర్ శైలేంద్ర, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి, ప్రొఫెసర్ డాక్టర్ తీర్థంకర్ దేబ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహేశ్వర్ లక్కిరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రాజనీష్ మిశ్రా, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శశికుమార్ పాల్గొన్నారు.

Date : 17/06/2026 EditionName : TELANGANA( YADADRI BHUVANAGIRI ) PageNo : 01

నమస్తే తెలంగాణ

# ఎయిమ్స్ అభివృద్ధిపై స్టాండింగ్ కమిటీ సమీక్ష

బీబీనగర్, జూన్ 16 : తెలంగాణలో వైద్య సేవలు, వైద్య విద్యను మరింత బలోపేతం చేసే దిశగా బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై తొలి స్టాండింగ్ ఎస్టేట్ కమిటీ సమావేశం కమిటీ చైర్ పర్సన్ ప్రొఫెసర్ డా.శైలేంద్ర హండు ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎయిమ్స్ డైరెక్టర్ అమితా అగర్వాల్‌తో కలసి నిర్వహించారు. సంస్థలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షిస్తూ, వాటిని నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఎన్‌సీసీ, హైట్స్ సంస్థల ఆధ్వర్యంలో చేపడుతున్న ఫేజ్-1 నిర్మాణ పనులు, వాటి పూర్తికి గడువులు, హెచ్ఎండిఏ కనెక్టివిటీ, టీఎస్ఆర్టీసీ ప్రజా రవాణా సౌకర్యాలు, ఫైర్ సర్వీసెస్ అనుమతుల అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ పనులను మరింత వేగవంతం చేయాల్సిన అవసరాన్ని కమిటీ సభ్యులు ప్రస్తావించారు. గుర్తింపు పొందిన జర్నలిస్టులు, వారి కుటుంబాలకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే రోగులు, అత్యవసర సేవలకు ప్రయాణ సమయాన్ని తగ్గించేలా కొండమడుగు గ్రామం వైపు నుంచి యాక్సెస్ రోడ్డు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వెల్లడించారు. విశ్రామ్ సదన్ నిర్మాణం, రూరల్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు, అందుబాటులో ఉన్న



ఎయిమ్స్ అభివృద్ధిపై స్టాండింగ్ కమిటీ సమీక్షలో పాల్గొన్న సభ్యులు

మౌలిక వసతుల సమర్థ వినియోగం, డెంటిస్ట్రీ విభాగం బలోపేతం వంటి ప్రతిపాదనలపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. తెలంగాణ ప్రజలకు బీబీనగర్ ఎయిమ్స్ మరింత చేరువ కావాలని, అన్ని అభివృద్ధి పనులు నిర్ణీత గడువుల్లో పూర్తై వైద్య సేవలు, వైద్య విద్య, పరిశోధన రంగాల్లో జాతీయ స్థాయి సంస్థగా ఎదగాలని సమావేశంలో పేర్కొన్నారు.